# నట్టువ మేళములు

దేవదాసీలు అభినయించే నృత్యకళలు రెండు రకాలు. మొదటిది కచేరి రకం అయితే రెండవది నట్టువ మేళ నృత్యం. కచేరీ అనేది రాజుల ఆశ్రయంలో పెరిగితే, నట్టువ మేళం సామాన్య ప్రజానీకంలో పెరిగింది. వివాహం ఊరేగింపుల్లో, మేజువాణీలలో, దేవుడి ఉత్సవాలలో వీటిని తరతమ భేదం లేకుండా అన్ని రకాల ప్రజలు సంతోషించేటట్టు ప్రదర్శిస్తూ ఉంటారు. మొదటగా హాస్యపు పాటలతో మొదలు అయ్యి, శృంగారపు పాటలతో వీటిని అభినయిస్తూ ఉంటారు.

ఒక్క దేవాలయాలలో ఈ మేళం జరిగేటప్పుడు మాత్రం ఈ మేళం ఈ క్రింది విధం సాగుతూ ఉంటుంది అని చరిత్రకారులు చెపుతున్నారు. చూర్ణికతో కూడిన కుంభ హారతి - మేళ ప్రాప్తితో ప్రారంభం అయ్యి, పుష్పాంజలి, పేరిణి, గీతం, శబ్దం, సలాం, జతి, వర్ణం, జావళి, తిల్లానతో ముగిస్తారు.

ఇందులో శబ్దం, సలాం జతులలో ఆంగిక ప్రధాన ముద్రలతో కూడిన నృత్యాన్ని ప్రదర్శించి - ఆ తరువాత వర్ణంలో నృత్తాన్ని, నృత్యాన్ని సమంగా అభినయించి, జావళికి వచ్చేటప్పటికి సాత్విక మయిన అభినయంతో ప్రదర్శించి తిల్లాన నృత్యంతో ముగించేవారు అని తెలుస్తోంది.

ఈ కళకి మన ఆంధ్రదేశంలో వివిధ రూపాలు అని తెలుస్తోంది - కచేరి, కేళిక, చిన్న మేళం, నట్టువ మేళం, దాసి, కర్నాటకం మొదలయిన రూపాలతో ఉన్న ఈ కళ ,అన్నాబత్తుల బులే వెంకటరత్నమ్మ మరియు ఇతర నర్తకీమణులు వల్ల ఒకే గొడుగు కిందకి వచ్చి ప్రస్తుతం "ఆంధ్ర నాట్యం" గా చెలామణి అవుతోంది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

ఈ ఆంధ్ర నాట్యం బుద్ధుని కాలం నుంచి ప్రచారంలో ఉంది అనటానికి అమరావతి స్థూపాలు ఒక ఉదాహరణ. అమరావతి స్థూపాల మీద ఈ కళ ప్రదర్శించే నర్తకీ మణుల చిత్రాలు చూడవచ్చు. ఇవి అన్నీ ఒక మోస్తరుగా బుద్ధ భగవానునికి ఆత్మార్పణ చేస్తున్నట్టు అభినయించే విధంగా మలచబడినాయి అని చరిత్రకారులు చెపుతున్నారు.

ఇంకా ఈ కళ గురించి ఇతర విశేషాలు తెలిస్తే పంపించమని విన్నపము.

Keywords: coorNika, kumbha hArati, mELaprApti, pushpaanjali, pEriNi, gItam, Sabdam, salAm, jati, varNam, jAvaLi, tillAna, Andhra nATyam, annAbattula, kachEri, kELika, chinna mELam, naTTuva mELam, dAsi, karnATakam, AtmArpaNa, Buddha bhagavAnuDu, amarAvati sthUpam



PDF created with pdfFactory trial version www.pdffactory.com